# జెఫన్యా

1 యూదారాజగు ఆమోను కుమారుడైన యోషీయా
దినములలో హిజ్కియాకు పుట్టిన అమర్యా కుమా
రుడగు గెదల్యాకు జననమైన కూషీ కుమారుడగు
జెఫన్యాకు ప్రత్యక్షమైన యెహోవా వాక్కు.
2 ఏమియు విడవకుండ భూమిమీదనున్న సమస్త
మును నేను ఊడ్చివేసెదను; ఇదే యోహోవా వాక్కు.।
3 మనుష్యులనేమి పశువులనేమి నేను ఊడ్చివేసెదను;
ఆకాశ పక్షులనేమి సముద్ర మత్స్యములనేమి దుర్జనుల
నేమి వారు చేసిన అపవాదములనేమి నేను ఊడ్చి
వేసెదను; భూమిమీద ఎవరును లేకుండ మనుష్య
జాతిని నిర్మూలము చేసెదను; ఇదే యెహోవా వాక్కు.।
4 నా హస్తమును యూదావారిమీదను యెరూషలేము
నివాసులందరిమీదను చాపి, బయలుదేవత యొక్క
భక్తులలో శేషించినవారిని, దానికి ప్రతిష్ఠితులగువారిని,
5 దాని అర్చకులను నిర్మూలము చేసెదను.। మిద్దెలమీద
ఎక్కి ఆకాశ సమూహములకు మ్రొక్కువారిని యెహో
వా పేరునుబట్టియు, బయలు దేవత తమకు రాజను
దాని నామమును బట్టియు మ్రొక్కి ప్రమాణము చేయు
6 వారిని నేను నిర్మూలము చేసెదను.। యెహోవాను
అనుసరింపక ఆయనను విసర్జించి ఆయన యొద్ద
విచారణ చేయనివారిని నేను నిర్మూలము చేసెదను.
7 ప్రభువైన యెహోవా దినము సమీపమాయెను,
ఆయన బలియొకటి సిద్ధపరచియున్నాడు, తాను
పిలిచిన వారిని ఆయన ప్రతిష్ఠించియున్నాడు, యెహో
8 వా సన్నిధిని మౌనముగా నుండుడి.। యెహోవా యేర్ప
రచిన బలి దినమందు అధిపతులను రాజకుమారు
లను అన్యదేశస్థులవలె వస్త్రములు వేసికొనువారి
9 నందరిని నేను శిక్షింతును.। మరియు ఇండ్ల గడపలు
దాటివచ్చి యజమానుని యింటిని మోసముతోను
బలాత్కారముతోను నింపువారిని ఆ దినమందు నేను
10 శిక్షింతును.। ఆ దినమందు మత్స్యపు గుమ్మములో
రోదనశబ్దమును, పట్టణపు దిగువ భాగమున అంగ
లార్పును వినబడును, కొండల దిక్కునుండి గొప్ప
11 నాశనము వచ్చును. ఇదే యెహోవా వాక్కు.। కనానీ
యులందరు నాశమైరి, ద్రవ్యము సమకూర్చుకొనిన
వారందరును నిర్మూలము చేయబడిరి గనుక మక్తేషు
12 లోయ నివాసులారా, అంగలార్చుడి.। ఆ కాలమున
నేను దీపములు పట్టుకొని యెరూషలేమును పరిశో
ధింతును, మడ్డిమీద నిలిచిన ద్రాక్షారసమువంటివారై—
యెహోవా మేలైనను కీడైనను చేయువాడు కాడని
మనస్సులో అనుకొనువారిని శిక్షింతును.। వారి ఆస్తి 13
దోపుడు సొమ్మగును, వారి ఇండ్లు పాడగును, వారు
ఇండ్లు కట్టుదురు గాని వాటిలో కాపుర ముండరు, ద్రాక్ష
తోటలు నాటుదురు గాని వాటి రసమును పానము
చేయరు.। యెహోవా మహా దినము సమీపమాయెను, 14
యెహోవా దినము సమీపమై అతి శీఘ్రముగా వచ్చు
చున్నది. ఆలకించుడి, యెహోవా దినము వచ్చు
చున్నది, పరాక్రమశాలులు మహారోదనము చేయు
దురు.। ఆ దినము ఉగ్రతదినము, శ్రమయు ఉపద్రవ 15
మును మహానాశనమును కమ్ము దినము, అంధకార
మును గాఢాంధకారమును కమ్ముదినము, మేఘము
లును గాఢాంధకారమును కమ్ముదినము.। ఆ దినమున 16
ప్రాకారములుగల పట్టణముల దగ్గరను, ఎత్తయిన
గోపురముల దగ్గరను యుద్ధ ఘోషణయు బాకానాద
మును వినబడును.। జనులు యెహోవా దృష్టికి పాపము 17
చేసిరి గనుక నేను వారి మీదికి ఉపద్రవము రప్పింప
బోవుచున్నాను; వారు గ్రుడ్డి వారివలె నడిచెదరు, వారి
రక్తము దుమ్మువలె కారును, వారి మాంసము పెంటవలె
పారవేయబడును.। యెహోవా ఉగ్రత దినమున తమ 18
వెండి బంగారములు వారిని తప్పింప లేకపోవును,
రోషాగ్నిచేత భూమియంతయు దహింప బడును,
హఠాత్తుగా ఆయన భూనివాసులనందరిని సర్వనాశ
నము చేయబోవుచున్నాడు.

సిగ్గుమాలిన జనులారా, కూడి రండి, పొట్టు గాలికి 2
ఎగురునట్లు సమయము గతించుచున్నది.। విధి నిర్ణ 2
యము కాకమునుపే యెహోవా కోపాగ్ని మీ మీదికి
రాకమునుపే, మిమ్మును శిక్షించుటకై యెహోవా
ఉగ్రతదినము రాకమునుపే కూడిరండి.। దేశములో 3
సాత్వికులై ఆయన న్యాయవిధుల ననుసరించు సమస్త
దీనులారా, యెహోవాను వెదకుడి; మీరు వెదకి విన
యముగలవారై నీతిని అనుసరించినయెడల ఒకవేళ
ఆయన ఉగ్రత దినమున మీరు దాచబడుదురు.।
గాజాపట్టణము నిర్జనమగును, అష్కెలోను పాడై 4
పోవును, మధ్యాహ్నకాలమందు అష్డోదువారు బయటికి
పారదోలబడుదురు, ఎక్రోను పట్టణము దున్నబడును.।
సముద్ర ప్రాంతమందు నివసించు కెరేతీయులారా, 5
మీకు శ్రమ; ఫిలిష్తీయుల దేశమైన కనానూ, నిన్ను
గూర్చి యెహోవా సెలవిచ్చునదేమనగా—నీయందు
ఒక కాపురస్థుడైనను లేకుండ నేను నిన్ను లయము
చేతును.। సముద్రప్రాంతము గొఱ్ఱెల కాపరులు దిగు 6

మేతస్థలమగును, మందలకు దొడ్లు అచ్చట నుండును.।
7 తమ దేవుడైన యెహోవా యూదావారిని కటాక్షించి
వారిని చెరలోనుండి రప్పించగా అచ్చటవారిలో శేషిం
చిన వారికి ఒక స్థలముండును; వారు అచ్చట తమ
మందలను మేపుదురు, అస్తమయమున వారు అష్కె
8 లోను ఇండ్లలో పండుకొందురు.। మోయాబువారు
చేసిన నిందయు, అమ్మోనువారు పలికిన దూషణ
మాటలును నాకు వినబడెను; వారు నా జనుల సరి
హద్దులలో ప్రవేశించి అతిశయపడివారిని దూషించిరి.।
9 నా జీవముతోడు మోయాబుదేశము సొదొమ పట్టణ
మువలెను, అమ్మోనుదేశము గొమొఱ్ఱా పట్టణముువ
లెను అగును. అవి ముండ్లచెట్లకును ఉప్పు గోతుల
కును స్థానమై నిత్యము పాడుగా ఉండును; నా జను
లలో శేషించువారు ఆ దేశములను దోచుకొందురు;
నా జనులలో శేషించువారు వాటిని స్వతంత్రించు
కొందురు. కాబట్టి ఇశ్రాయేలీయుల దేవుడైన సైన్య
10 ములకు అధిపతియగు యెహోవావాక్కు ఇదే.। వారు
అతిశయపడి సైన్యములకు అధిపతియగు యెహోవా
జనులను దూషించిరి గనుక వారి గర్వమునుబట్టి యిది
11 వారికి సంభవించును.। జనముల ద్వీపములలో నివ
సించు వారందరును తమతమ స్థానములనుండి తనకే
నమస్కారము చేయునట్లు భూమిలోనున్న దేవతలను
ఆయన నిర్మూలము చేయును, యెహోవా వారికి
భయంకరుడుగా ఉండును.
12 కూషీయులారా, మీరును నా ఖడ్గముచేత హతు
13 లవుదురు.। ఆయన ఉత్తరదేశముమీద తన హస్తమును
చాపి అష్షూరు దేశమును నాశనముచేయును; నీనెవె
పట్టణమును పాడు చేసి దానిని ఆరిపోయిన యెడారి
14 వలె చేయును.। దానిలో పసుల మందలు పండు
కొనును; సకలజాతి జంతువులును గంపులుగా
కూడును; గూడ బాతులును తుంబోళ్లును వారి ద్వార
ముల పైకమ్ములమీద నిలుచును; పక్షుల శబ్దములును
కిటికీలలో వినబడును; గడపలమీద నాశనము కను
పించును. —వారు చేసికొనిన దేవదారు కఱ్ఱపనియంత
15 టిని యెహోవా నాశనము చేయును.। నావంటి పట్ట
ణము మరి యొకటి లేదని మురియుచు ఉత్సాహ
పడుచు నిర్విచారముగా ఉండిన పట్టణము ఇదే.—
అది పాడైపోయెనే, మృగములు పండుకొను స్థలమా
యెనే అని దాని మార్గమున పోవువారందరు చెప్పు
కొనుచు, ఈసడించుచు పోపొమ్మని చేసైగ చేయు
దురు.

**3** ముష్కరమైనదియు భ్రష్టమైనదియు అన్యాయము
2 చేయునదియునగు పట్టణమునకు శ్రమ.। అది దేవుని
మాట ఆలకించదు, శిక్షకు లోబడదు, యెహోవాయందు
3 విశ్వాసముంచదు, దాని దేవునియొద్దకు రాదు.। దాని
మధ్య దాని అధిపతులు గర్జనచేయు సింహములు,
దాని న్యాయాధిపతులు రాత్రియందు తిరుగులాడుచు
తెల్లవారువరకు ఎరలో ఏమియు మిగులకుండ భక్షించు
తోడేళ్లు.। దాని ప్రవక్తలు గప్పాలు కొట్టువారు, విశ్వాస 4
ఘాతకులు; దాని యాజకులు ధర్మశాస్త్రమును
నిరాకరించి ప్రతిష్ఠిత వస్తువులను అపవిత్రపరతురు.।
అయితే న్యాయము తీర్చు యెహోవా దాని మధ్యను 5
న్నాడు; ఆయన అక్రమము చేయువాడు కాడు,
అనుదినము తప్పకుండ ఆయన న్యాయవిధులను
బయలుపరచును, ఆయనకు రహస్యమైనదేదియు
లేదు; అయినను నీతిహీనులు సిగ్గెరుగరు.। నేను 6
అన్యజనులను నిర్మూలము చేయగా వారి కోటలును
పాడగును, ఒకడైన సంచరించకుండ వారి వీధులను
పాడుచేసి యున్నాను, జనము లేకుండను వాటియం
దెవరును కాపుర ముండకుండను వారి పట్టణములను
లయపరచినవాడను నేనే.। దాని విషయమై నా నిర్ణయ 7
మంతటి చొప్పున మీ నివాసస్థలము సర్వనాశము
కాకుండునట్లు, నాయందు భయభక్తులు కలిగి శిక్షకు
లోబడుదురని నేననుకొంటిని గాని వారు దుష్క్రియలు
చేయుటయందు అత్యాశగలవారైరి.। కాబట్టి యెహోవా 8
సెలవిచ్చు వాక్కు ఏదనగా—నాకొరకు కనిపెట్టుడి,
నేను లేచి యెరపట్టుకొను దినము కొరకు కనిపెట్టి
యుండుడి, నా ఉగ్రతను నాకోపాగ్ని అంతటిని వారి
మీద కుమ్మరించుటకై అన్యజనులను పోగు చేయుట
కును గుంపులు గుంపులుగా రాజ్యములను సమ
కూర్చుటకును నేను నిశ్చయించుకొంటిని; నా రోషాగ్ని
చేత భూమియంతయు కాలిపోవును.। అప్పుడు జను 9
లందరు యెహోవా నామమునుబట్టి యేకమనస్కులై
ఆయనను సేవించునట్లు నేను వారికి పవిత్రమైన
పెదవుల నిచ్చెదను.। చెదరిపోయినవారై నాకు ప్రార్థన 10
చేయు నా జనులు కూషుదేశపు నదుల అవతలనుండి
నాకు నైవేద్యముగా తీసికొని రాబడుదురు.। ఆ దిన 11
మున నీ గర్వమునుబట్టి సంతోషించువారిని నీలోనుండి
నేను వెళ్లగొట్టుదును గనుక నా పరిశుద్ధమైన కొండ
యందు నీవిక గర్వము చూపవు, నామీద తిరుగబడి
నీవుచేసిన క్రియలవిషయమై నీకు సిగ్గు కలుగదు?।
దుఃఖితులగు దీనులను యెహోవా నామము నాశ్ర 12
యించు జనశేషముగా నీమధ్య నుండ నిత్తును.। ఇశ్రా 13
యేలీయులలో మిగిలినవారు పాపము చేయరు,
అబద్ధమాడరు, కపటములాడు నాలుక వారి నోట
నుండదు; వారు ఎవరి భయము లేకుండ విశ్రాంతిగల
వారై అన్నపానములు పుచ్చుకొందురు;। సీయోను 14
నివాసులారా, ఉత్సాహధ్వని చేయుడి; ఇశ్రాయేలీ
యులారా, జయధ్వని చేయుడి; యెరూషలేము నివా
సులారా, పూర్ణ హృదయముతో సంతోషించి గంతులు
వేయుడి.। తాను మీకు విధించిన శిక్షను యెహోవా 15
కొట్టివేసియున్నాడు; మీ శత్రువులను ఆయన వెళ్లగొట్టి

యున్నాడు; ఇశ్రాయేలుకు రాజైన యెహోవా మీ మధ్య
ఉన్నాడు, ఇక మీదట మీకు అపాయము సంభవింపదు.।
16 ఆ దినమున జనులు మీతో ఇట్లందురు—యెరూష
లేమూ, భయపడకుము, సీయోనూ, ధైర్యము తెచ్చు
17 కొనుము;। నీ దేవుడైన యెహోవా నీమధ్య ఉన్నాడు;
ఆయన శక్తిమంతుడు, ఆయన మిమ్మును రక్షించును,
ఆయన బహు ఆనందముతో నీయందు సంతోషిం
చును, నీయందు తనకున్న ప్రేమను బట్టి శాంతము
వహించి నీయందలి సంతోషముచేత ఆయన హర్షిం
18 చును.। నీ నియామక కాలపు పండుగలకు రాలేక
చింతపడు నీ సంబంధులను నేను సమకూర్చెదను,
వారు గొప్పఅవమానము పొందినవారు.। ఆ కాలమున 19
నిన్ను హింసపెట్టువారినందరిని నేను శిక్షింతును,
కుంటుచు నడుచువారిని నేను రక్షింతును, చెదరగొట్ట
బడినవారిని సమకూర్చుదును, ఏ యే దేశములలో
వారు అవమానము నొందిరో అక్కడనెల్ల నేను వారికి
ఖ్యాతిని మంచి పేరును కలుగజేసెదను,। ఆ కాలమున 20
మీరు చూచుచుండగా నేను మిమ్మును చెరలో నుండి
రప్పించి, మిమ్మును సమకూర్చిన తరువాత మిమ్మును
నడిపింతును; నిజముగా భూమిమీద నున్న జనులందరి
దృష్టికి నేను మీకు ఖ్యాతిని మంచి పేరును
తెప్పింతును; ఇదే యెహోవా వాక్కు.

మేతస్థలమగును, మందలకు దొడ్లు అచ్చట నుండును.।
7 తమ దేవుడైన యెహోవా యూదావారిని కటాక్షించి
వారిని చెరలోనుండి రప్పించగా అచ్చటవారిలో శేషిం
చిన వారికి ఒక స్థలముండును; వారు అచ్చట తమ
మందలను మేపుదురు, అస్తమయమున వారు అష్కె
8 లోను ఇండ్లలో పండుకొందురు.। మోయాబువారు
చేసిన నిందయు, అమ్మోనువారు పలికిన దూషణ
మాటలును నాకు వినబడెను; వారు నా జనుల సరి
హద్దులలో ప్రవేశించి అతిశయపడివారిని దూషించిరి.।
9 నా జీవముతోడు మోయాబుదేశము సొదొమ పట్టణ
మువలెను, అమ్మోనుదేశము గొమొఱ్ఱా పట్టణముువ
లెను అగును. అవి ముండ్లచెట్లకును ఉప్పు గోతుల
కును స్థానమై నిత్యము పాడుగా ఉండును; నా జను
లలో శేషించువారు ఆ దేశములను దోచుకొందురు;
నా జనులలో శేషించువారు వాటిని స్వతంత్రించు
కొందురు. కాబట్టి ఇశ్రాయేలీయుల దేవుడైన సైన్య
10 ములకు అధిపతియగు యెహోవావాక్కు ఇదే.। వారు
అతిశయపడి సైన్యములకు అధిపతియగు యెహోవా
జనులను దూషించిరి గనుక వారి గర్వమునుబట్టి యిది
11 వారికి సంభవించును.। జనముల ద్వీపములలో నివ
సించు వారందరును తమతమ స్థానములనుండి తనకే
నమస్కారము చేయునట్లు భూమిలోనున్న దేవతలను
ఆయన నిర్మూలము చేయును, యెహోవా వారికి
భయంకరుడుగా ఉండును.
12 కూషీయులారా, మీరును నా ఖడ్గముచేత హతు
13 లవుదురు.। ఆయన ఉత్తరదేశముమీద తన హస్తమును
చాపి అష్షూరు దేశమును నాశనముచేయును; నీనెవె
పట్టణమును పాడు చేసి దానిని ఆరిపోయిన యెడారి
14 వలె చేయును.। దానిలో పసుల మందలు పండు
కొనును; సకలజాతి జంతువులును గుంపులుగా
కూడును; గూడ బాతులును తుంబోళ్లును వారి ద్వార
ముల పైకమ్ములమీద నిలుచును; పక్షుల శబ్దములును
కిటికీలలో వినబడును; గడపలమీద నాశనము కను
పించును. —వారు చేసికొనిన దేవదారు కఱ్ఱపనియంత
15 టిని యెహోవా నాశనము చేయును.। నావంటి పట్ట
ణము మరి యొకటి లేదని మురియుచు ఉత్సాహ
పడుచు నిర్విచారముగా ఉండిన పట్టణము ఇదే.—
అది పాడైపోయెనే, మృగములు పండుకొను స్థలమా
యెనే అని దాని మార్గమున పోవువారందరు చెప్పు
కొనుచు, ఈసడించుచు పోపొమ్మని చేసైగ చేయు
దురు.

**3** ముష్కరమైనదియు భ్రష్టమైనదియు అన్యాయము
2 చేయునదియునగు పట్టణమునకు శ్రమ.। అది దేవుని
మాట ఆలకించదు, శిక్షకు లోబడదు, యెహోవాయందు
3 విశ్వాసముంచదు, దాని దేవునియొద్దకు రాదు.। దాని
మధ్య దాని అధిపతులు గర్జనచేయు సింహములు,
దాని న్యాయాధిపతులు రాత్రియందు తిరుగులాడుచు
తెల్లవారువరకు ఎరలో ఏమియు మిగులకుండ భక్షించు
తోడేళ్లు.। దాని ప్రవక్తలు గప్పాలు కొట్టువారు, విశ్వాస 4
ఘాతకులు; దాని యాజకులు ధర్మశాస్త్రమును
నిరాకరించి ప్రతిష్ఠిత వస్తువులను అపవిత్రపరతురు.।
అయితే న్యాయము తీర్చు యెహోవా దాని మధ్యను 5
న్నాడు; ఆయన అక్రమము చేయువాడు కాడు,
అనుదినము తప్పకుండ ఆయన న్యాయవిధులను
బయలుపరచును, ఆయనకు రహస్యమైనదేదియు
లేదు; అయినను నీతిహీనులు సిగ్గెరుగరు.। నేను 6
అన్యజనులను నిర్మూలము చేయగా వారి కోటలును
పాడగును, ఒకడైన సంచరించకుండ వారి వీధులను
పాడుచేసి యున్నాను, జనము లేకుండను వాటియం
దెవరును కాపుర ముండకుండను వారి పట్టణములను
లయపరచినవాడను నేనే.। దాని విషయమై నా నిర్ణయ 7
మంతటి చొప్పున మీ నివాసస్థలము సర్వనాశము
కాకుండునట్లు, నాయందు భయభక్తులు కలిగి శిక్షకు
లోబడుదురని నేననుకొంటిని గాని వారు దుష్క్రియలు
చేయుటయందు అత్యాశగలవారైరి.। కాబట్టి యెహోవా 8
సెలవిచ్చు వాక్కు ఏదనగా—నాకొరకు కనిపెట్టుడి,
నేను లేచి యెరపట్టుకొను దినము కొరకు కనిపెట్టి
యుండుడి, నా ఉగ్రతను నాకోపాగ్ని అంతటిని వారి
మీద కుమ్మరించుటకై అన్యజనులను పోగు చేయుట
కును గుంపులు గుంపులుగా రాజ్యములను సమ
కూర్చుటకును నేను నిశ్చయించుకొంటిని; నా రోషాగ్ని
చేత భూమియంతయు కాలిపోవును.। అప్పుడు జను 9
లందరు యెహోవా నామమునుబట్టి యేకమనస్కులై
ఆయనను సేవించునట్లు నేను వారికి పవిత్రమైన
పెదవుల నిచ్చెదను.। చెదరిపోయినవారై నాకు ప్రార్థన 10
చేయు నా జనులు కూషుదేశపు నదుల అవతలనుండి
నాకు నైవేద్యముగా తీసికొని రాబడుదురు.। ఆ దిన 11
మున నీ గర్వమునుబట్టి సంతోషించువారిని నీలోనుండి
నేను వెళ్లగొట్టుదును గనుక నా పరిశుద్ధమైన కొండ
యందు నీవిక గర్వము చూపవు, నామీద తిరుగబడి
నీవుచేసిన క్రియలవిషయమై నీకు సిగ్గు కలుగదు?।
దుఃఖితులగు దీనులను యెహోవా నామము నాశ్ర 12
యించు జనశేషముగా నీమధ్య నుండ నిత్తును.। ఇశ్రా 13
యేలీయులలో మిగిలినవారు పాపము చేయరు,
అబద్ధమాడరు, కపటములాడు నాలుక వారి నోట
నుండదు; వారు ఎవరి భయము లేకుండ విశ్రాంతిగల
వారై అన్నపానములు పుచ్చుకొందురు;। సీయోను 14
నివాసులారా, ఉత్సాహధ్వని చేయుడి; ఇశ్రాయేలీ
యులారా, జయధ్వని చేయుడి; యెరూషలేము నివా
సులారా, పూర్ణ హృదయముతో సంతోషించి గంతులు
వేయుడి.। తాను మీకు విధించిన శిక్షను యెహోవా 15
కొట్టివేసియున్నాడు; మీ శత్రువులను ఆయన వెళ్లగొట్టి

యున్నాడు; ఇశ్రాయేలుకు రాజైన యెహోవా మీ మధ్య
ఉన్నాడు, ఇక మీదట మీకు అపాయము సంభవింపదు.।
16 ఆ దినమున జనులు మీతో ఇట్లందురు—యెరూష
లేమూ, భయపడకుము, సీయోనూ, ధైర్యము తెచ్చు
17 కొనుము;। నీ దేవుడైన యెహోవా నీమధ్య ఉన్నాడు;
ఆయన శక్తిమంతుడు, ఆయన మిమ్మును రక్షించును,
ఆయన బహు ఆనందముతో నీయందు సంతోషిం
చును, నీయందు తనకున్న ప్రేమను బట్టి శాంతము
వహించి నీయందలి సంతోషముచేత ఆయన హర్షిం
18 చును.। నీ నియామక కాలపు పండుగలకు రాలేక
చింతపడు నీ సంబంధులను నేను సమకూర్చెదను,
వారు గొప్పఅవమానము పొందినవారు.। ఆ కాలమున 19
నిన్ను హింసపెట్టువారినందరిని నేను శిక్షింతును,
కుంటుచు నడుచువారిని నేను రక్షింతును, చెదరగొట్ట
బడినవారిని సమకూర్చుదును, ఏ యే దేశములలో
వారు అవమానము నొందిరో అక్కడనెల్ల నేను వారికి
ఖ్యాతిని మంచి పేరును కలుగజేసెదను,। ఆ కాలమున 20
మీరు చూచుచుండగా నేను మిమ్మును చెరలో నుండి
రప్పించి, మిమ్మును సమకూర్చిన తరువాత మిమ్మును
నడిపింతును; నిజముగా భూమిమీద నున్న జనులందరి
దృష్టికి నేను మీకు ఖ్యాతిని మంచి పేరును
తెప్పింతును; ఇదే యెహోవా వాక్కు.